క్లుప్తంగా

ఉపాధి పనుల పరిశీలన

శాలిగౌరారం: మండలంలోని పెర్కకొండారం గ్రామంలో ఉపాధిహామీ పథకంలో రైతులు సాగుచేసిన మునగ, నిమ్మతోటలను గురువారం ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి పరిశీలించారు. అదేవిధంగా రైతు భాస్కర్‌రెడ్డి వ్యవసాయ పొలంలో చేపట్టిన ఫాంపాండ్ పనులను పరిశీలించారు. ఆమెవెంట ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

ఇఫ్తార్ విందు

నకిరేకల్ : రంజాన్ మాసం సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని చీమలగడ్డ మసీదులో గురువారం రాత్రి కాంగ్రెస్ నేత దైద రవీందర్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మైనార్టీ ప్రతినిధులు యూసఫ్, జానీ, జలాల్, షరీఫుద్దీన్, గుల్సన్‌వలీ, సైదులు, షారూక్‌ఖాన్, మౌలాలి, సల్మాన్, యూహు షేక్, జహంగీర్, నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, వంటెపాక నక్షత్, పందిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

నల్లగొండ: మండలంలో డి–40 కాల్వ కింద ఉన్న గ్రామాలకు సాగు నీరు అందించాలని కోరుతూ రైతులు గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. సిలార్మియాగూడెం, మలుపరాజుగూడెం, ఇందుగుల, గుర్రప్పగూడెం, చిన్నగూడెం, పుచ్చకాయలగూడెం, సీత్యాతండాలో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు కలెక్టర్‌కు వివరించారు.కార్యక్రమంలో రైతులు సాయిలు, ఎం.శ్రీనివాస్, వెంకన్న, సైదులు పాల్గొన్నారు.

ఉత్తర్వుల కాపీ అందజేత

శాలిగౌరారం: మండల కేంద్రంలో ఇండోర్ స్టేడియానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను జిల్లా యువజన, క్రీడల అధికారి కుంభం నర్సిరెడ్డి గురువారం తహసీల్దార్ యాదగిరికి అందజేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



నకిరేకల్ : వెంకయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న స్నేహితులు

నకిరేకల్ : మండలంలోని తాటికల్ గ్రామానికి చెందిన జిల్లా వెంకటయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కాగా అతడితోపాటు నకిరేకల్ జెడ్పీ హైస్కూల్‌లో 1986–87 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన స్నేహితులంతా కలిసి రూ. రూ.25,016 సేకరించి వెంకటయ్య కుటుంబీకుల పేరు మీద బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను గురువారం అందజేశారు. కార్యక్రమంలో సూదిని శ్రీనివాస్‌రెడ్డి, రావిరాల అశోక్, కొండ కాటమయ్య, మిర్యాల రమేష్, రవికుమార్, శ్రీను పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలకేంద్రంలో ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన తాపీమేస్త్రి ఈర్ల సైదులు కుటుంబానికి ఇటుకులపహాడ్ గ్రామానికి చెందిన చైత్ర ఫౌండేషన్ చైర్మన్ యంగలి రామకృష్ణగౌడ్ గురువారం రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జోగు సైదమ్మశ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేశ్, ధనుంజయ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డెంకెల సత్యనరాయణ పాల్గొన్నారు.

ప్రాజెక్టులు పూర్తి చేయడంలో విఫలం

చిట్యాల: నిర్మాణంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి విమర్శించారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో నీరు లేక ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

రాష్ట్రంలో అధికారంలోకి రావడమే లక్ష్యం

నకిరేకల్ : రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు శ్రమించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న కోరారు. నకిరేకల్‌లో గురువారం జరిగిన నియోజకవర్గ ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

జాబ్ క్యాలెండర్ అమలు చేయాలి

నల్లగొండ టౌన్: టీజీపీఎస్సీ జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్ సింగ్ వర్ధంతి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.



ఇంటర్ పరీక్షల ముగింపు సందర్భంగా సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు

మహిళలు చదువుకుంటే దేశాభివృద్ధి



మహిళా కళాశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి



అధికారులకు సూచనలు ఇస్తున్న మంత్రి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ: మహిళలు చదువుకుంటే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని రామగిరిలో గల మహిళా డిగ్రీ కళాశాలలో రూ.కోటి ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుటుంబాలు బాగుపడాలంటే ప్రతిఒక్కరూ చదువుకోవాలన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, సమయాన్ని వృథా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలన్నారు. సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకుని విద్యార్థినులు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బయోటెక్నాలజీ ల్యాబ్‌ను పూర్తి చేయిస్తామన్నారు. విద్యార్థినులు సెల్‌ఫోన్ తక్కువగా వాడాలని మంత్రి సూచించారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను అభివృద్ధి చేశామని, 400 నుంచి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచామని తెలిపారు. అదేవిధంగా మహిళా డిగ్రీ కళాశాలకు కూడా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు విద్యార్థినులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని నల్లగొండలో ఏటీసీని త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. విద్యార్థినులకు ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మంత్రి ఎస్‌ఎల్‌బీసీలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. 381 సర్వే నంబర్‌లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా ఏర్పాటు చేసేందుకు రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ఎస్‌ఎల్‌బీసీ బత్తాయి మార్కెట్లో తాగునీటి ట్యాంక్‌ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ పాల్గొన్నారు.

నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం



కేతేపల్లి : ఎల్‌ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి: అనారోగ్యం బారిన పడిన నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన రాచూరి వెంకన్న అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వెంకన్న వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.5లక్షల ఎల్‌ఓసీ పత్రాన్ని గురువారం ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో నకిరేకల్ ఏఎంసీ డైరెక్టర్ ఎస్‌కే.లతీఫ్, ఆర్.యాదగిరి, జగన్నాథం, గాజుల ప్రభాకర్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీ అందజేత

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కొల్లు నర్సయ్యగౌడ్, అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నర్సయ్యగౌడ్ చికిత్స నిమిత్తం ఆయన కుటుంబ సభ్యులకు రూ.3 లక్షల సీఎంఆర్‌ఎఫ్ ఎల్‌ఓసీని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు గాదగోని కొండయ్య, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంటెపాక శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



హర్షం వ్యక్తం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

నల్లగొండ టౌన్: విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో బిల్లును ఆమోదించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం గడియారం సెంటర్‌లో జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద బీసీ సంఘం ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిర్యాల యాదగిరి, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్, వంగూరి నారాయణయాదవ్, గుండు వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, లక్ష్మీనారాయణ, సతీష్, నాగరాజు, శ్రీనివాస్, హరిబాబు, మత్స్యగిరి, తిరుపతయ్య, ఆనంద్ పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదం హర్షణీయం

బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అన్నారు. గురువారం స్థానికంగా ఉన్న బీసీ భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కోశాధికారి నల్ల సోమమల్లయ్య, అదనపు కార్యదర్శి గోలి విజయ్‌కుమార్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు చొల్లేటి రమేష్, ఉపాధ్యక్షుడు గుండ కోటప్ప పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి



నకిరేకల్ : ర్యాలీలో పాల్గొన్న ఎస్‌ఐ లచ్చిరెడ్డి, విద్యార్థి సంఘాల ప్రతినిధులు

నకిరేకల్ : యువత, విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నకిరేకల్ ఎస్‌ఐ లచ్చిరెడ్డి సూచించారు. భగత్ సింగ్ స్మారక యువజన ఉత్సవాల్లో భాగంగా ఎస్‌ఎఫ్‌ఐ, డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఆయా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, మళ్లం మహేష్, డివిజన్ కార్యదర్శి ముస్కు, రవీందర్, బొజ్జ చిన వెంకులు రాచకొండ వెంకన్న, కృష్ణ, శ్రీహన్, శివ, సందీప్, రాజు, సంజయ్, మనోజ్, భాను, శివకేశవ్ పాల్గొన్నారు.

మునుగోడు: గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను నియంత్రించేందుకు యువత నడుం బిగించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి కట్ట లింగస్వామి కోరారు. భగత్‌సింగ్ స్మారక విద్యార్థి, యువజన ఉత్సవాల్లో భాగంగా గురువారం మునుగోడులో విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీలో అయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బొడ్డుపల్లి నరేష్, వంశీకృష్ణ, యాట శ్రీకాంత్, గణేశ్, మధు, మధుకర్, భానుప్రకాష్, శశి, పోలీసులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విద్యార్థులు, యువకులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నార్కట్‌పల్లి ఎస్‌ఐ క్రాంతికుమార్ అన్నారు. డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించే భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా 'డ్రగ్స్ వద్దు ఆరోగ్యమే ముద్దు' వాల్ పోస్టర్‌ను గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో విడుదల చేసి మాట్లాడారు. ఎవరికైనా గంజాయి, డ్రగ్స్ గురించి తెలిస్తే 100 నంబరుకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు మల్లం మహేష్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, నకిరేకల్ డివిజన్ కార్యదర్శి రవీందర్, డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి అమనగంటి వేణు, అర్జున్, శివ, నగేష్, రఘు, కిరణ్ తదితరులున్నారు.

నెల్లికంటి సత్యంకు సన్మానం

మర్రిగూడ : ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంను నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో మర్రిగూడ మండల సీపీఐ నాయకులు కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా తిరుమలేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, ఏఐఎస్‌ఐఎఫ్ మండల అధ్యక్షుడు ఇస్కిల్ల మహేందర్, కొంరెడ్డి గిరి, మేతరి యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

నల్లగొండ టౌన్: పట్టణంలోని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పట్టణ పేదల సంఘం కన్వీనర్ దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ధర్నా విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పట్టణంలోని నడ్డివారిగూడెంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జెర్రిపోతుల యాదగిరి, మురళి, లక్ష్మణ్, అలివేలు, పార్వతమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

నల్లగొండ: పట్టణంలోని పద్మానగర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష సామగ్రిని నల్లగొండ టూటౌన్ ఎస్‌ఐ సైదులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఇటికాల మంగమ్మ, యాదగిరి గౌడ్, రఘురాంరెడ్డి, నర్సింహగౌడ్, పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

మర్రిగూడ : ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మండలంలోని పలువురికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ గురువారం అందజేశారు. లెంకలపల్లి గ్రామానికి చెందిన బిచ్చాల శ్రీదేవికి రూ.27వేలు, వరికుప్పల గంగయ్యకు రూ.7,500, ఐతగోని పింకీ రూ.5వేల విలువగల సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏర్పుల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి కేటీఆర్‌కు ఘన స్వాగతం



నకిరేకల్ : కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



కేటీఆర్‌కు తిలకం దిద్దుతున్న మహిళ



నార్కట్‌పల్లి : కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి

నకిరేకల్ : సూర్యాపేటలో జరిగే బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశానికి వెళ్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నకిరేకల్‌లో బీఆర్‌ఎస్ శ్రేణులు గురువారం పోటాపోటీగా వేర్వేరుగా స్వాగతం పలికారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో పద్మానగర్ జంక్షన్ వద్ద కేటీఆర్‌కు స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, మున్సిపల్ చైర్మన్ మాజీ చైర్మన్లు కోపుల ప్రదీప్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు తదితరులు ఉన్నారు. అదేవిధంగా ముందుగా నకిరేకల్ మండలం చందంపల్లి ఫ్లైఓవర్ వంతెన వద్ద బీఆర్‌ఎస్ నేత డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్ తన అనుచరులతో కేటీఆర్, జగదీష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. కేటీఆర్‌ను ప్రసన్నరాజ్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో యల్లపురెడ్డి సైదిరెడ్డి, ఏడుకొండలు, చల్ల కృష్ణారెడ్డి, మల్లేష్, వెంకటాద్రి,, బొడ్డు వెంకన్న,, సైదులు, సోమయ్య, మిథున్, సుందర్ తదితరులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశానికి హైదరాబాద్ నుంచి సూర్యాపేటకు వెళ్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు నార్కట్‌పల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నార్కట్‌పల్లి మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, తండు నర్సింహగౌడ్, మల్ల బాలకృష్ణ, సత్తిరెడ్డి, మేక వెంకట్‌రెడ్డి, సుధాకర్, మధు తదితరులున్నారు.

రెమ్యూనరేషన్ చెల్లించాలని నిరసన



డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నల్లగొండ: ఎస్సెస్సీ పరీక్ష పేపర్ల మూల్యాంకన రెమ్యూనరేషన్ 2024కు సంబంధించి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం నల్లగొండలోని డీఈఓ కార్యాలయం ఎదుట టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. పదో తరగతి పరీక్షలు పూర్తయ్యేలోపు పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్ ఉపాధ్యాయుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. లేకపోతే ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి పరీక్ష పేపర్ల మూల్యాంకనం బహిష్కరిస్తామని హెచ్చరించారు. సంఘం అధ్యక్షుడు బక్కా శ్రీనివాసాచారి అధ్యక్షతన నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నాగమణి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం, ఉపాధ్యక్షుడు నర్రా శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు యాట మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గేర నరసింహ, నలపరాజు వెంకన్న, మురలయ్య, పగిళ్ల సైదులు, వేదశ్రీ, సైదులు, నరసింహమూర్తి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



వరిచేను పరిశీలిస్తున్న గోలి మధుసూదన్‌రెడ్డి

కట్టంగూర్ : పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని ఎరసానిగూడెం, దుగినవెల్లి గ్రామాల్లో సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. మండలంలో సుమారు 300 ఎకరాల్లో వరి పంటలు ఎండిపోయాయని, ఎకరానికి రూ.30 వేల చొప్పున రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు నీలం నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మండల వెంకన్న, పాదూరి వెంకట్ రెడ్డి, పబ్బు వెంకటేశ్వర్లు, పులకరం శంకర్, బత్తిని నాగరాజు, గున్నాల నాగరాజు, గంజి ఆంజనేయులు, కొరివి నాగరాజు ఉన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు



నకిరేకల్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం



మునుగోడు : రాజగోపాల్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నకిరేకల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదంపై నకిరేకల్ పట్టణంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం చేతుల మీదుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాచర్ల సైదులు, లింగాల వెంకన్న, బొజ్జ సుందర్, ఎడ్ల ప్రవీణ్, వంటెపాక శ్రీకాంత్, వంటెపాక అంబేద్కర్, తాజేశ్వర్, కాశీరాం, భాస్కర్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

మునుగోడు: అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మునుగోడులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, మాజీ సర్పంచ్‌లు జాల వెంకన్న, పాల్వాయి జితేందర్‌రెడ్డి, మిర్యాల వెంకన్న, ముచ్చపోతుల శ్రీనివాస్, మేకల మల్లయ్య, ఆరేళ్ల సైదులు, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని ధర్నా

చిట్యాల: మండలంలోని వనిపాకల దళిత కాలనీలో సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. వనిపాకల గ్రామంలో ఇటీవల సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. సర్వేలో వెలుగులోకి వచ్చిన పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట గురువారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలోని పలు వార్డుల్లో వీధుల వెంట మురుగు పారుతోందని డ్రెయినేజీల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. అనంతరం ఎంపీఓ సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, గ్రామ శాఖ కార్యదర్శి గునగంటి లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ మేడి నర్సింహ, కుకుడాల లక్ష్మయ్య, మల్లయ్య, నర్సింహ, మారయ్య, రాంబాబు, యాదయ్య, సత్తయ్య, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

ఎండిపోతున్న పంటలను కాపాడాలి

నార్కట్‌పల్లి : నీరు లేక ఎండిపోతున్న పంటలను కాపాడాలని సీపీఎం నేతలు చింతపల్లి బయన్న, ఎస్‌ఆర్ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం కొత్తగూడెం, బి.వెల్లంల, ఏపీ లింగోటం గ్రామాల్లో ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా సీపీఎం బృందం పర్యటించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ వెల్లంలలోని ఉదయ సముద్రాన్ని నీటితో నింపి అన్ని గ్రామాల్లోని చెరువులు, కుంటలు, పిల్ల కాలువల ద్వారా పంట పొలాలకు నీటిని అందించాలన్నారు. కార్యక్రమంలో చెరుకు పెద్దులు, శంకర్, రవి, సూదులు, రామలింగం, రైతులు నర్సింహ, శ్రీను, గోపాల్, యాదయ్య, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, యాదయ్య, సాయిబాబా తదితరులున్నారు.

కేతేపల్లి: గ్రామాల్లో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు విమర్శించారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కాసనగోడు గ్రామంలో సీపీఎం నాయకులు పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దు మారయ్య, నాయకులు సీహెచ్.నాగయ్య, సుంకరి సత్తయ్య, భాగ్యమ్మ, నీలం సైదులు, నీలం సుగుణమ్మ, సోమయ్య, ధర్మారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో పరీక్షలు రాయాలి



పూజలో పాల్గొన్న డీఈఓ భిక్షపతి

రామగిరి(నల్లగొండ): విద్యార్థులు ఆత్మస్థైర్యంలో టెన్త్ పరీక్షలు రాయాలని డీఈఓ భిక్షపతి అన్నారు. గురువారం పానగల్లు ఛాయా సోమేశ్వరాలయంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన ఆశీర్వాద పూజా కార్యక్రమంలో పాల్గొని మహాశివుడికి అభిషేకాలు చేసి, పూజలు నిర్వహించారు. అనంతరం విద్యాసంస్థల వ్యవహర్తలకు, విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జి.వి.రావు, కోశాధికారి మట్ట చెన్నయ్య గౌడ్, గౌరవ అధ్యక్షులు యానాల ప్రభాకర్‌రెడ్డి, గంట్ల అనంతరెడ్డి, ట్రస్మా దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు రామకృష్ణ, నల్లగొండ పట్టణ అధ్యక్షులు అజీజ్, శిరంశెట్టి శ్రీధర్‌బాబు, శంబులింగారెడ్డి, పాముల అశోక్, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్, పొట్లపల్లి గిరిధర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, రవీందర్, కన్నయ్య, నరసింహ, లెంకల లక్ష్మి, అశోక్, లింగస్వామి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'టెన్త్' ఏర్పాట్ల పరిశీలన

నల్లగొండ : పదో తరగతి వార్షిక పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను డీఈఓ భిక్షపతి గురువారం పరిశీలించారు. దేవరకొండ రోడ్డులోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సెయింట్ ఆల్ఫోన్స్ హైస్కూల్, నారాయణ హైస్కూల్‌లో వసతులను అడిగి తెలుసుకున్నారు.

చిట్యాల: పదో తరగతి వార్షిక పరీక్షలకు మండల వ్యాప్తంగా 443 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారని ఎంఈఓ సైదానాయక్ గురువారం తెలిపారు.. చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో 150 విద్యార్థులు, గ్రీన్ గ్రోవ్ స్కూల్‌లో 160 విద్యార్థులు, న్యూ లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో 133 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలో 609 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. నార్కట్‌పల్లి, అమ్మనబోలు, బి వెల్లంల హైస్కూళ్లు, శ్రీచైతన్య, ఎస్‌పీఆర్ స్కూళ్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేరురు.

కట్టంగూర్ : మండలంలోని మొత్తం 401 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాందీపని ప్రాథమికోన్నత ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు

నకిరేకల్ : మండలం మొత్తం 747 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. స్థానిక జెడ్పీ హైస్కూల్, బాలికల జెడ్పీ హైస్కూల్, గురుకుల పాఠశాల, ఏవీఎం జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

కేతేపల్లి: మండలంలోని చెరుకుపల్లి, కేతేపల్లి గ్రామాల్లో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 384 మంది విద్యార్థులకు గాను కేతేపల్లి కేంద్రంలో 241 మంది, చెరుకుపల్లి కేంద్రంలో 143 మంది పరీక్షలు రాయనున్నారు.

తిప్పర్తి : మండలవ్యాప్తంగా 251 విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరుకానున్నారు. తిప్పర్తి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేశారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ , ఆదర్శ పాఠశాలలో పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో 266 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

మునుగోడు: మండల వ్యాప్తంగా 407 మంది విద్యార్థులు శుక్రవారం నుంచి పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. కాగా మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 180 మంది, సెయింట్ జోసఫ్ పాఠశాలలో 227 మంది విద్యార్థులకు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు.